# ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం



**చందూర్ ప్రభాతవార్త:**
చందూర్ మండల కేంద్రానికి చెందిన జగ్గారి జగ్గారి శ్రీనివాస్ రెడ్డి 20 ఏన్లు దేశ సరిహద్దులో దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారతమాత సేవలో పనిచేసి తన 20 ఏళ్ల ఆర్మీ సర్వీసు పూర్తి చేసుకుని తన గ్రామానికి సందర్భంగా యువత జగ్గారి శ్రీనివాస్ రెడ్డికి డీజే చప్పుడులతో ఘన స్వాగతం పలికారు. శ్రీనివాస్ రెడ్డి పూలమాలతో సత్కరించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జగ్గారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణ కోసం నా ప్రాణాలనైన లెక్కచేయకుండా 20 ఏళ్లుగా ఆర్మీ సర్వీస్ విధులు నిర్వహించానని యువత ఆర్మీ వైపు అడుగులు వేయాలని దేశాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, రమేష్, శ్రీనివాస్, రాజారెడ్డి, హరీష్, సత్యనారాయణ, శుక్రం, సుమంత్, బాలు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన మండల కమిటీ ఆధ్వర్యంలో శౌర్యం దినోత్సవ వేడుకలు



**నస్రుల్లాబాద్ జనవరి 1 ప్రభాతవార్త**
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఆదివారం నాడు మండల అధ్యక్షుడు . నిరాడి .పెంటయ్య మాట్లాడుతూ భీమా కోరే గాం విజయోత్సవం మన ముత్తాతలు 500 మంది 28000 మంది పేష్వాలను సంహరించి మనకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందించిన రోజు... 204 సంవత్సరాల క్రితం జరిగిన. ఈ యుద్ధం ప్రతీ దళితుడికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు .మైశయ్య గారి ఆధ్వర్యంలో నస్రుల్లబాద్ మండలంలోని అంబేద్కర్ గారి విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. కార్యక్రమంలో భరత్ కుమార్, సచిన్ , సందీప్ లక్ష్మణ్ రెడ్డి దత్తు గంగాధర్ ఉళ్లేంగా కిరణ్ నస్రుల్లబాద్ మండలోని అన్ని గ్రామాల యువకులు నాయకులు పాల్గొన్నారు.

# టి.ఎన్.జి.ఓస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కామారెడ్డి ప్రభాతవార్త జనవరి 1**
టి.ఎన్.జి.ఓస్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో స్థానిక షెడ్యుల్ కులాల బాలుర వసతి గృహము లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఆదివారం ఉ.10.30 గం. నిలకు ఆంగ్ల నూతన 2023 వ సంవత్సర వేడుకలను టి.ఎన్.జి.ఓస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ.నరాల.వెంకట్ రెడ్డి అధ్యక్షతన స్థానిక స్థానిక షెడ్యుల్ కులాల బాలుర వసతి గృహము కామారెడ్డి లో ఘనంగా చిన్నారుల సమక్షంలో అత్యంత ఆహ్లాదకరంగా కేక్ కట్ చేసి 2023-ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను జరుపుకోన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా షెడ్యూల్ కులాల ముఖ్య కార్యనిర్వాహన అధికారి టీ.దయానంద్, కామారెడ్డి జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డా.యం.భరత్ విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశరు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓస్ జిల్లా కార్యదర్శి బి.సాయిలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యం.నాగరాజు, టి.ఎన్.జి.ఓస్ జిల్లా ఫోరమ్, అర్బన్,రూరల్,తాలుక యూనిట్ ల అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పంచాయథ్ అధ్యక్ష, కార్యదర్శులు, ఐ.కె. పి. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు, వసతి గృహ బాలురు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హ్యూమం రైట్స్ రాష్ట్ర జొన్నల్ ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి ప్రభాతవార్త జనవరి 1**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే నూతన సంవత్సర శుభ సందర్భంగా ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆర్టీఐ,హ్యూమాన్ రైట్స్ రాష్ట్ర జోనల్ ప్రధాన కార్యదర్శి. లేగ్గేల.రాజు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చందూర్ ప్రభాతవార్త:**
చందూరు మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెలమల సాయిలు గారి కూతురు శనివారం రోజున మరణించడంతో ఆదివారం ఉదయం చందూరు మండల జడ్పీటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్ తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చందూర్ మరియు ఘనపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలు



**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 1**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో అధికారులు నూతన సంవత్సర వేడుకల నిర్వహించారు. కేకును కట్ చేసి విద్యార్థులు ఒకరికొకరు ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల కార్యనిర్వాహణాధికారి దయానంద్, టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి భరత్, వసతి గృహం సంక్షేమ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, సిపిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిసిటియు నాయకులు




**నిజామాబాద్, ప్రభాతవార్త**
బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కలెక్టరేట్ ఆఫీస్ లో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చిత్రా మిశ్ర లకు నోటుపుస్తకాలు మరియు పెన్నులు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.. తదనంతరం పోలీసు కమిషనరేట్ లో జిల్లా పోలీసు కమిషనర్ కె ఆర్ నాగరాజు గారిని కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13 వ తేదీన నిర్వహించే సావిత్రి బాయి పూలే అవార్డ్ కార్యక్రమం కు రావల్సిందిగా ఆహ్వానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, మహిళా అధ్యక్షురాలు ఎన్ విజయలక్ష్మి డిచ్ పల్లి మండలం అధ్యక్షులు రామ కృష్ణ, రాష్ట్ర నాయకులు అంబటి నర్సయ్య, రమణస్వామి, చంద్రయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆర్మూర్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

## ముస్లిం కమిటీ నాయకుల కితాబు



**నందిపేట్ ప్రభాతవార్త**
ఆర్మూర్ ఎమ్మెల్యే ,పీయూసీ చైర్మన్ జీవన్ రెడ్డి ఆర్మూర్ అభివృద్ధి ప్రదాత అని అన్ని మతాలకు కులాలకు అభివృద్ధి ఫలాలను అందిస్తున్న నాయకుడు అని కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ హుస్సేన్ కొనియాడారు నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం నందిపేట్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి తమ షాదీఖాన కొరకు రూపాలు 50 లక్షల నిధులు మంజూరు చేస్తున్న జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మండలంలోని మున్నూరుకాపు, పద్మశాలి , ముస్లింల కొరకు ప్రత్యేక కల్యాణ మండపాల కొరకు పూర్తి స్థాయి నిధులు మంజూరు చేసి కళ్యాణ మండపాల ప్రధాతగా పేరు సంపాదించి ప్రజల గుండెలో చిరకాలం నిలిచే నేత అని కొనియాడారు. ముస్లిం కమిటీ అధ్యక్షుడు అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఇటీవల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి షాదిఖాన గురించి వినతి పత్రం ఇవ్వగా స్పందించి ఇంత త్వరగా మంజూరు చేయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు .టిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు పాషా మాట్లాడుతూ ముస్లింలంతా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ కి మద్దతుగా ఉండి జీవన్ రెడ్డిని మూడవసారి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మజీద్ కమిటీ అధ్యక్షులు కమిటీ ఉపాధ్యక్షులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



**బాన్సువాడ జనవరి 1 ప్రభాతావార్త**
అయ్యప్ప ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయంలో అయ్యప్ప దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి కొత్త సంవత్సరంలో తమ పిల్లపాపలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగు నింపే విధంగా భగవంతుడు చూడాలని వేడుకున్నారు. ఈరోజు గురుస్వామి గురువినేయ్ కూమార్తే జన్మదినం పురష్కారించుకొని అయ్యప్ప ఆలయంలో మధ్యాహ్నం పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప దీక్ష స్వాములతో ఘనంగా పూజలు నిర్వహించారు భక్తి కీర్తనలతో ఆలయం మారుమోగింది. బాన్సువాడ నియోజకవర్గం లోని ప్రధాన ఆలయాల్లో నూతన సంవత్సర సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి నెమలి గ్రామంలో సాయిబాబా ఆలయం , సోమలింగేశ్వర ఆలయం రైతు నగర్‌లో రామ్‌మందిరం , తదితర మండలంలో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

# రిలే నిరాహార దీక్షలో బోధన్ విద్యార్థి జేఏసి

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**
బోధన్ కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 14 వ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్షలో బోధన్ న్యాయవాదులు అఫ్సర్ పాషా, ఫల్దె శంకర్‌లతో కలిసి బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివ కుమార్, జునైద్ అహ్మద్, సచిన్ పటేల్, రాంచందర్, ఎత్తొండ రాజేందర్‌లు పాల్గొని మద్దతు తెలిపారు.



# నిజామాబాద్ | కామారెడ్డి వార్త

# విఠలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బోధన్, ప్రభాతవార్త :**
పట్టణం లోని బ్రాహ్మణ గల్లీ లో గల విఠలేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఆదివారం ఉదయం స్వామి వారికి విశేషంగా అలంకరించి, విశేష పూజలు చేపట్టారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిపికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై



**రెంజల్ ప్రభాతవార్త జనవరి 1 :**
నిజామాబాద్ జిల్లా సిపి నాగరాజ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలను రెంజల్ ఎస్ఐ సాయన్న పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సీపీ కార్యాలయంలో బోధన్ ఎసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సి పి నాగరాజుకు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర మరియు సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలను తెలుపుతూ పుష్పగుచ్చాను అందజేశారు. నూతన సంవత్సరంలో అన్ని మంచిగా జరగాలని, పదోన్నతులు పొందాలని ఎస్సై కోరారు.

# తల్లిదండ్రులను ప్రేమ ఆప్యాయతతో గౌరవించాలి



**రెంజల్ ప్రభాతవార్త జనవరి 1 :**
పిల్లలు తల్లిదండ్రులను ప్రేమ ఆప్యాయతతో గౌరవించినప్పుడే, ధర్మరక్షను కాపాడిన వారవుతారని శ్రీశ్రీశ్రీ మల్లారం పిట్ల కృష్ణ మహారాజ్ అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలోని జడ్పిటిసి మేక విజయ సంతోష్ సగృహానికి విచ్చేసి, భక్తులకు బొట్టు ,ప్రసాదాలను అందజేశారు. స్వామీజీకి జెడ్పిటిసి పూలమాల,శాలవ తో సన్మానం చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పిల్లలకు తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆప్యాయతతో కలిగి ఉండి , పెద్దలపట్ల గౌరవంతో ఉండాలన్నారు. విదేశీ సంస్కృతులను వీడి, భారతదేశం యొక్క హిందూ ధర్మం యొక్క చరిత్రను తెలుసుకొని నడవాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించినప్పుడే వారికి ధర్మం పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, రమేష్, నాగ్నాథ్ ,మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

# అదృశ్యం కేసు నమోదు

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 1 :**
రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామానికి చెందిన మిద్దె నరేష్ గోదావరిలో గల్లంతు కావడంతో అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. వివరాలకు వెళ్తే శనివారం తాడిబిలోలి పుష్కర ఘాట్ గోదావరి నదిలో గ్రామానికి చెందిన నరేష్ 30 సంవత్సరాల యువకుడు, చేపల వేటకు వెళ్లి నదిలో గల్లంతైనట్లు కుటుంబీకులు, స్థానికులు తెలపడంతో పాటు, ఆచూకీ లభించకపోవడంతో అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గల్లంతైన యువకుడి తండ్రి మిద్దె సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

**గాంధారి, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఈ సంవత్సరంలో ఆయురారోగ్యాలతో ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు,అధికారులు తమ వంతు సహకారం అందించాలని పేర్కొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్న చిన్నారులు

**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**
జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చిన్నారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు. తేజ్, స్వేఛ్చిత్, మహాన్వీస్, సహస్ర, పూజ, అక్షయ, పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు

**సిరికొండ,ప్రభాతవార్త 1**
మండలంలోని కుర్దుల్ పెట్ గ్రామ పరిధిలోని లక్ష్మీ చెరువులో చేపల వేట కోసం వెళ్లిన యువకుడు సంతోష్ 40 చెరువులో దిగి గల్లంతు కావడతో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల లోకి వెళితే సంతోష్ నూతన సంవత్సరం దృష్ట్యా చెరువులో చేపల కోసం వెళ్లాడని,మొరం అవసరం దృష్ట్యా నిబంధనలకు విరుద్ధంగా,ఇష్టారీతిన మొరం తీయడంతో, చెరువులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.దీనితో చేపల కోసం వెళ్లిన యువకుడు అనంత లోకాలకు చేరుకున్నాడు. మృత దేహం కోసం సిరికొండ ఎస్సై నర్సింలు తీవ్రంగా శ్రమించిన మృతదేహం లభ్యం కాలేదు.దీనితో సంతోష్ మృతికి ఏ అధికారి బాధ్యత వహిస్తారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గల్లంతయిన స్థలంలో సంతోష్ కి సంబంధించిన బట్టలు, చెప్పులు, చేపలు పట్టే వల గట్టుపై ఉండడం వల్ల సంతోష్ చెరువులోపల ఉన్నట్టు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. దానితోపాటు నాటు సారు కు సంబంధించిన సీసా దొరకడంతో ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారని ఇరు గ్రామాల ప్రజలు ఎక్సైజ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. సిరికొండ మండలంలో నాటు సారా వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మండలంలో పర్యటించి నాటు సారా భట్టీలను ధ్వంసంచేసి యువకులను, ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. నాటు సారా తాగి చెరువులోకి చాపల వేటకి వెళ్ళడం వలన ఊపిరాడక చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడికి భార్య ఉందని తెలిపారు.